TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 275 | సోమవారం 28-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## హైదరాబాద్‌లో 11% పెరిగిన ఇళ్ల విక్రయాలు

దేశంలో ఇళ్ల కొనుగోళ్లకు గిరాకీ మందగించడం, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం తగ్గడంతో జులై-సెప్టెంబరు త్రైమాసికంలో దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ఇళ్ల విక్రయాలు 6 శాతం క్షీణించి, 1.03 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి.



2లో

## పుతిన్‌తో మాట్లాడి..సెటిల్ చేసుకోవాలి

## జెలెన్‌స్కీకి ట్రంప్ సూచన

నాలుగేళ్లకుపైగా రష్యా-ఉక్రెయిన్ మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఇటీవలి కాలంలో అవి మరింత తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడి త్వరలో ఓ ఒప్పందానికి వస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. .



'ఇన్నేళ్లుగా పుతిన్, జెలెన్‌స్కీ సర్దుకుపోతూ వస్తున్నారు. త్వరలోనే వారు ఓ ఒప్పందానికి రావచ్చు. శీతాకాలానికి ముందే ఈ విషయంపై ప్రకటన వెలువడినా ఆశ్చర్యపోనక్కరలేదు.

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోము

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



2లో

**ఉగ్రవాదంపై భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ భద్రతకు ముప్పు కలిగించే ఏ చర్యనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.**

సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టి పదేళ్లు అవుతోందని ప్రధాని గుర్తుచేశారు. నాడు ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా 2016లో సదరు ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. రాత్రికి రాత్రే ఆపరేషన్ పూర్తి చేసి సైనికులు తిరిగి వచ్చారని చెప్పారు. ఉగ్రవాదానికి సంబంధించిన కీలక కేంద్రాలు, శిక్షణ, ఆయుధాలు, నిధుల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించారు. ఉగ్రవాదంపై పోరులో సాయుధ బలగాల ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించారు.దేశ రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.

# దేశంలోనే తొలి ఎల్‌ఎన్‌జీ రైలు..

### ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా

**"2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి అది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి సున్నాకి తగ్గిస్తాం. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగగా.. 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగింది.**






మిగతాది 2లో

దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ సమూలంగా మార్చారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గుజరాత్‌లోని సబర్మతి రైల్వేస్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటి ఎల్‌ఎన్‌జీ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ తన పాలనలో కుంభకోణాలు తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. మరోవైపు.. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని అన్నారు. అర్థరహితంగా మాట్లాడే హస్తం పార్టీని.. వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు."2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రైల్వే వ్యవస్థలో అనేక కొత్త సదుపాయాలను కల్పించి, దానిని ఆధునికీకరించారు. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, రాపిడ్ రైల్ సిస్టమ్, అత్యాధునిక స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. హైడ్రోజన్‌తో నడిచే రైలును ప్రారంభించడం ద్వారా.. ప్రపంచంలో ఆ సాంకేతికత కలిగిన నాలుగు దేశాల సరసన భారత్‌ను నిలిపారు.



## ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి:

## పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక

**జాతీయ భద్రత విషయంలో భారత్ ఎన్నడూ రాజీపడబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.**

**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.**

**ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తే.. దాని ఫలితానికి సిద్ధంగా ఉండాలని పాకిస్థాన్ ను హెచ్చరించారు.**

'ఏదైనా సమస్యను పరిష్కరించడానికి మేము మొదట చర్చలను ఎంచుకుంటాము. అయినప్పటికీ దేశ ప్రజలకు హాని కలిగించే చర్యలు, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఇక చర్చలకు తావుండదు. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్దయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్ర చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## పల్లెల్లో పండుగ 3.0 కింద రూ. 11 వేల కోట్లతో పనులు

### గ్రామాలకు మహర్దశ..



అమరావతి, పల్లెల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి వెలుగులు నింపనుంది. ఈ నెల 29వ తేదీన పల్లె పండుగ 3.0కు శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగనున్నాయి. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభం కానున్నాయి. గ్రామాల్లో రూ. 2,700 కోట్ల వ్యయంతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరగనుంది. రూ.7,550 కోట్ల వ్యయంతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులను చేపట్టనుంది. రూ.300 కోట్లతో పాడి రైతుల కోసం 22,000 మిని గోకులాలను ఏపీ సర్కార్ నిర్మించనుంది.రూ. 225 కోట్ల వ్యయంతో ఉద్యానవన శాఖ ద్వారా 50,000 ఎకరాల్లో తోటల పెంపకానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.

## శవ రాజకీయాలు చేసే స్థాయికి వైసీపీ నేతలు దిగజారారు

### - ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు

**వైసీపీ పాలనలో రైతన్నలు ధాన్యాన్ని నచ్చిన రైస్ మిల్లుకు అమ్ముకునే స్వేచ్ఛ ఉండేది కాదని మంత్రి నిమ్మల తెలిపారు.**

**ధాన్యాన్ని అమ్మాలంటే రైస్ మిల్లుల వద్ద వారం, పది రోజుల పాటు పడిగాపులు పడాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు.**



2లో

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా చనిపోతే శవ రాజకీయాలు చేసే స్థాయికి వైసీపీ నేతలు దిగజారారని ఎద్దేవా చేశారు.

## బీఆర్ఎస్‌పై ప్రజలకు ప్రేమ తగ్గలేదు: కేటీఆర్



బీఆర్ఎస్ కు అధికారం మాత్రమే పోయిందని.. పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇంకా తగ్గలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

## స్వర్ణ వార్డుల్లో ఉద్యోగులకు పదోన్నతులు: మంత్రి నారాయణ



అమరావతి: స్వర్ణ వార్డుల్లో పనిచేస్తున్న 4 కేటగిరీల ఉద్యోగుల పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖాళీలను క్రమబద్ధీకరించి కొత్తగా 815 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు పదోన్నతులు కల్పించడంతో పాటు, ఖాళీ అయ్యే పోస్టులను వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలతో భర్తీ చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
28-09-2026

# సంపాదకీయం

## భారత్‌కు వీటో హక్కు లభించేనా?

విదేశీ వ్యవహారాలలో మొదటి నుంచీ గాంధీజీ ఉపదేశించిన అహింస, శాంతి, సహకారం వంటి విలువల మార్గంలో పయనించే భారత్‌కు అంతర్జాతీయంగా ఎనలేని పలుకుబడి, ప్రతిష్ఠ ఉన్నాయి. విస్తృత ప్రపంచం పట్ల అనుకూల వైఖరితో వ్యవహరించడం, జాతీయ సార్వభౌమత్వాల ప్రాదేశిక సమగ్రతపై రాజీ లేని వైఖరి అవలంబించడం మన విదేశాంగ విధాన మౌలిక స్వభావం. దేశాన్ని పాలించేది ఎవరైనా, అధికారంలో ఉన్నది ఏ పార్టీ అయినా మన విదేశాంగ విధానాన్ని ఎప్పటికప్పుడు బలోపేతం చేయడం గర్వకారణం.ఇటీవల న్యూఢిల్లీ వేదికగా భారత్ ఆతిథ్యం ఇచ్చిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా మొట్టమొదటిసారిగా భారత్‌కు అనుకూలంగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఝలక్ ఇచ్చింది. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో అమాయకులైన యాత్రికులపై పాకిస్థాన్ ముష్కరులు దాడిచేసి అమానుషంగా వారిని కాల్చి చంపిన ఉగ్రవాద చర్యను చైనా ఖండించడం భారత్ సాధించిన పాక్షిక దౌత్య విజయంగా చెప్పాలి. అంతేకాదు, బ్రిక్స్ న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్న ఇరాన్ తనపై యుద్ధం చేస్తున్న అమెరికా ప్రస్తావన తీసుకురాకుండా బ్రిక్స్ అజెండాకు పరిమితం కావడం కూడా భారత్ అవలంబించిన దౌత్యనీతిలో భాగమేనని చెప్పాలి.ఆధునిక యుగ ప్రపంచ చరిత్రలో భారత జాతీయోద్యమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. బ్రిటిషు వలస పాలకుల అణచివేత, హింస, దోపిడీలకు వ్యతిరేకంగా అహింసా మార్గంలో భారతీయులు చేసిన పోరాటం అంతర్జాతీయ సమాజానికి గొప్ప స్ఫూర్తినిచ్చింది స్వాతంత్ర్యం లభించిన తర్వాత మనం ఏర్పాటు చేసుకున్న సుదృఢమైన రాజ్యాంగం, దాని ద్వారా దేశ పౌరులకు సంక్రమించిన ప్రాథమిక హక్కులు, రాజ్యాంగబద్ధంగా పాలన చేసే ప్రజా ప్రభుత్వాల ఏర్పాటు.. తదితర ప్రజాస్వామ్య పరిణామాలన్నీ ప్రపంచాన్ని విస్తుపోయేలా చేశాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలు రెండుగా చీలి అటు అమెరికా, ఇటు రష్యాల శిబిరాల పక్కన చేరిన సందర్భంలో భారత్ తటస్థ వైఖరి అవలంబించి అలీనోద్యమానికి అంకురార్పణ చేసింది. నాటి పండిట్ నెహ్రూ నుంచి నేటి నరేంద్ర మోదీ వరకు మన విదేశాంగ విధానం మౌలికంగా ఎటువంటి మార్పు లేకుండా కొనసాగుతూ వస్తోంది. ఈ విశిష్టతే అంతర్జాతీయ సమాజంలో భారత్‌కు ఒక ప్రత్యేక ప్రాధాన్యాన్ని సమకూర్చుతోంది. బ్రిక్స్ న్యూఢిల్లీ సదస్సులో సాధించిన పాక్షిక విజయంతోనే భారత్ సంతృప్తి చెందకూడదు. దౌత్యపరంగా ఇంకా అనేక సవాళ్లు దేశం ముందున్నాయి. పొరుగు పాకిస్థాన్ ఇంకా పక్కలో బల్లెంగానే ఉంది. అంతర్జాతీయ వాణిజ్యంలో వెనుకబడే ఉన్నాము. ఇవన్నీ దేశ సత్వర అభివృద్ధికి అవరోధమవుతున్నాయి. ముఖ్యంగా 1991లో పీవీ నరసింహారావు ప్రభుత్వం ఆనాటి దేశ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే క్రమంలో జాతి ప్రయోజనాలకు దీర్ఘకాలంలో జరిగే నష్టాలను బేరీజు వేసుకోకుండా ప్రపంచీకరణ విధానాలను అనుసరించింది. అందులో భాగంగా చేసుకున్న అనేక అంతర్జాతీయ ఒప్పందాలు నేడు భారత్‌కు ప్రతికూలంగా పరిణమించాయి. ఎగుమతులు దిగుమతుల రంగంలో మన సొంత ఉత్పత్తిని పణంగా పెట్టి రాయితీలతో దిగుమతులు అనుమతించాము. దీనివల్ల వ్యవసాయంతో సహా పలు రంగాలు దెబ్బతిన్నాయి. దేశ జనాభాలో సగానికి పైగా ఆధారపడిన మన వ్యవసాయ రంగం విదేశీ సబ్సిడీ ఉత్పత్తుల పోటీని తట్టుకోలేకపోయింది. దేశీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులకు సరైన మద్దతు ధర లభించక వ్యవసాయదారులు నష్టాల ఊబిలో కూరుకొని పోతున్నారు. మన రైతాంగానికి రక్షణ కల్పించేందుకు అమెరికాతో సహా వివిధ దేశాలతో కుదుర్చుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాలను ఇప్పటికైనా సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇందుకు దౌత్యపరమైన సంప్రదింపులే శరణ్యం. అలాగే తయారీ రంగంలో భారత్ అవకాశాలు కోల్పోయింది. ప్రపంచీకరణ వల్ల చైనా తన తయారీ రంగాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి చేర్చి 'వరల్డ్ ఫ్యాక్టరీ'గా చేసుకోగలిగింది. పాక్షిక నైపుణ్యాలు కలిగిన కార్మికులకు ఉపాధి కల్పించగలిగే మన తయారీ రంగం దెబ్బ తినడంతో దేశంలో ఉపాధి లేమి ఏర్పడి ఆర్థిక అంతరాలు పెరిగిపోయాయి. ఆర్థిక వ్యవస్థల ప్రపంచీకరణతో ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు రావడంతో వాటిని వెతుక్కుంటూ మన యువ విద్యాధికులు తరలిపోయారు. అంటే దేశీయ వనరులతో చదువుకున్న విద్యావంతుల ప్రతిభ ఇతర దేశాలకు ఉపయోగపడింది! మన విద్యావంతుల ప్రతిభను ఉపయోగించుకొని ఇక్కడే గ్లోబల్ బ్రాండ్లను సృష్టించే అవకాశాన్ని భారత్ కోల్పోయింది.మరోవైపు బహుళ జాతి సంస్థలు సువిశాల భారతీయ విపణిలో ప్రవేశించడం వల్ల మన సంప్రదాయ కుటీర పరిశ్రమలు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. చిన్న తరహా పరిశ్రమలు చాలా వరకు మూతపడ్డాయి. విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణతో పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం దూరమయ్యాయి. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతి సాధించినప్పటికీ స్వయం తప్పిదాల వల్ల భారత్ కొన్ని రంగాలలో వెనుకబడి ఉంది. ఈ అంశాలను ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఈ అనివార్య ప్రస్తావనలను నాటి పీవీ నరసింహారావు, ఆ తర్వాత డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వాణిజ్య విధానాలను విమర్శించడంగా చూడడం సబబు కాదు. వర్తమాన ప్రపంచ వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా వాటిని విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ప్రపంచీకరణ కొన్ని దేశాలకు వరంగా, మరికొన్ని దేశాలకు శాపంగా మారిన మాట నిజం. ప్రపంచీకరణ పేరుతో ప్రపంచ వాణిజ్య సంస్థతో భారత్ కుదుర్చుకున్న కొన్ని ఒప్పందాలు నేటికీ మన ఆర్థిక వ్యవస్థ పురోగతికి గుదిబండలుగా ఉన్నాయి. ఈ దృష్ట్యా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 40 శాతం వాటా ఉన్న బ్రిక్స్ దేశాల నడుమ దృఢమైన ఆర్థిక, వ్యాపార, వాణిజ్య సంబంధాలు వర్ధిల్లితే మన దేశానికి చాలా మేలు జరుగుతుంది. ముఖ్యంగా బ్రిక్స్ భాగస్వామ్య దేశాలైన రష్యా, చైనాలతో పటిష్ఠ వాణిజ్య బంధాలను ఏర్పరచుకుంటే అమెరికా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాల బెడదను తప్పించుకోవచ్చు. అయితే ఇదంత సులభమేమీ కాదు. ముఖ్యంగా భారత్ పట్ల చైనా నిలకడలేని వైఖరి ప్రదర్శిస్తోంది. భారత్ ఆర్థికంగా బలోపేతం కావడం చైనాకు ఇష్టం లేదన్నది బహిరంగ రహస్యమే. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించకుండా వీటో హక్కు గల చైనా ఎప్పటినుంచో అడ్డుకుంటోంది. భద్రతా మండలిలో సంస్కరణలు అత్యవసరమన్న భారత్ వాదనకు చైనా ఏ మాత్రం మద్దతు ఇవ్వడం లేదు. అంతర్జాతీయ వ్యవస్థను సమానత్వం వైపు నడిపించాలని బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ పిలుపునిచ్చారు! ఇది, భారత్‌కు వ్యతిరేకంగా చైనా అనుసరిస్తున్న ద్వంద్వ నీతికి నిదర్శనం.

193 దేశాలకు సభ్యత్వమున్న వ్యవస్థగా ఐక్యరాజ్యసమితి ఉన్నప్పటికీ దానికి అనుబంధంగా ఉన్న భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే వీటో హక్కుతో కూడిన శాశ్వత సభ్యత్వం ఉంది. దీంతో భద్రతా మండలిలో ముఖ్యంగా ఆ రెండు దేశాల పెత్తనం నడుస్తోంది. ఆశ్చర్యం ఏమిటంటే, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల నుంచి ఒక్క దేశానికి కూడా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేదు. ఈ ఖండాల దేశాలకూ మండలిలో సముచిత రీతిలో ప్రాతినిధ్యం ఉండాలని భారత్ సహా పలు దేశాలు పదేపదే చేస్తున్న విజ్ఞప్తులు కంఠశోషగానే మిగిలిపోతున్నాయి. భద్రతామండలిలో ఎక్కువ దేశాలకు శాశ్వత ప్రాతినిధ్యం కల్పిస్తే నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందనే సాకుతో అటువంటి ప్రతిపాదనలను బుట్ట దాఖలు చేస్తున్నారు. ముఖ్యంగా ఏకపక్ష సుంకాల విధింపునకు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను తోసిరాజని సొంత నిర్ణయాలను కొన్ని దేశాలు అమలు చేస్తున్నాయని అమెరికా పేరును నేరుగా ప్రస్తావించకుండానే ప్రధాని మోదీ బ్రిక్స్ సదస్సులో తప్పు పట్టడం గమనార్హం. ఐక్యరాజ్యసమితిలో ప్రతి ఒక్కరికి సమాన భాగస్వామ్యం ఉండాలి. భద్రతా మండలి విస్తరణ వాయిదా పడకూడదని మోదీ విస్పష్టంగా చెప్పారు. భారత్ ప్రతిపాదనలను అమలు పరచడానికి 10 సూత్రాలతో ఒక మార్గదర్శక ప్రణాళికను వచ్చే బ్రిక్స్ సమావేశాల నాటికి ఉమ్మడిగా రూపొందించాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు. బ్రిక్స్ వేదికపై భారత ప్రధానమంత్రి ఇంత స్పష్టంగా అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులు, ప్రయోజనాల గురించి మాట్లాడటం బహుశా ఇదే ప్రథమం. ఇది అంతర్జాతీయ సంబంధాల విషయంలో భారత్ వేసిన ఓ గొప్ప ముందడుగు.

## పుతిన్‌తో మాట్లాడి..సెటిల్ చేసుకోవాలి: జెలెన్స్కీకి ట్రంప్ సూచన

మొదటిపేజీ తరువాయి

వాషింగ్టన్: నాలుగేళ్లకుపైగా రష్యా-ఉక్రెయిన్ మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఇటీవలి కాలంలో అవి మరింత తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడి త్వరలో ఓ ఒప్పందానికి వస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో జెలెన్స్కీతో భేటీపై మీడియా వద్ద ఈ వ్యాఖ్యలు చేశారు.'ఇన్నేళ్లుగా పుతిన్, జెలెన్స్కీ సర్దుకుపోతూ వస్తున్నారు. త్వరలోనే వారు ఓ ఒప్పందానికి రావచ్చు. శీతాకాలానికి ముందే ఈ విషయంపై ప్రకటన వెలువడినా ఆశ్చర్యపోనక్కరలేదు. ఎందుకంటే యుద్ధాన్ని ముగించాలని జెలెన్స్కీ బలంగా కోరుకుంటున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు తమ దేశంపై రష్యా దురాక్రమణను అంతం చేయడానికి వైట్‌హౌస్ సాయం చేస్తోందని తాను విశ్వసిస్తున్నట్లు జెలెన్స్కీ పేర్కొన్నారు. ఆంక్షలు, వాణిజ్య పరిమితుల ద్వారా రష్యాకు వచ్చే ఆదాయాన్ని నిలిపివేయాలని.. తద్వారా యుద్ధాన్ని పొడిగించడానికి మాస్కోకు అవసరమైన డబ్బును అందకుండా చేయాలని ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేశారు.

ఆగని పరస్పర దాడులు..

యుద్ధం ముగింపు కోసం ఓ వైపు చర్చలు జరుపుతూనే మరోవైపు కీవ్, మాస్కో పరస్పర దాడులు కొనసాగిస్తున్నాయి. శనివారం రాత్రి ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై రష్యా దాడులు చేయడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ కార్యాలయాలు, నివాస భవనాలు దెబ్బతినడంతో ఆస్తి నష్టం సంభవించింది. కీవ్‌లోని మొబైల్ ఇంటర్నెట్ సేవలు, స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేషన్ల కోసం పనిచేసే ఓ డేటా సెంటర్ సైతం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉక్రెయిన్, రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలు . పారిశ్రామిక ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగుతున్నాయి. ఈ డ్రోన్ దాడుల్లో ముగ్గురు మరణించగా.. పలువురు గాయపడ్డారు.

## గ్రామాలకు మహర్దశ.. పల్లెల్లో పండుగ 3.0 కింద రూ. 11 వేల కోట్లతో పనులు

మొదటిపేజీ తరువాయి

అమరావతి, పల్లెల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి వెలుగులు నింపనుంది. ఈ నెల 29వ తేదీన పల్లె పండుగ 3.0కు శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగనున్నాయి. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభం కానున్నాయి. గ్రామాల్లో రూ. 2,700 కోట్ల వ్యయంతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరగనుంది. రూ.7,550 కోట్ల వ్యయంతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులను చేపట్టనుంది. రూ.300 కోట్లతో పాడి రైతుల కోసం 22,000 మిని గోకులాలను ఏపీ సర్కార్ నిర్మించనుంది.

రూ. 225 కోట్ల వ్యయంతో ఉద్యానవన శాఖ ద్వారా 50,000 ఎకరాల్లో తోటల పెంపకానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రూ.110 కోట్ల వ్యయంతో 1,000 కిలోమీటర్ల మేజిక్ డ్రెయిన్ల నిర్మాణాన్ని చేపట్టనుంది. రూ. 200 కోట్లతో బస్ షెల్టర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, రచ్చబండ తదితర పనులు జరగనున్నాయి. మొత్తం రూ.11,085 కోట్లతో కేంద్రం వాటాగా రూ.5,391 కోట్లు, రాష్ట్రం వాటా రూ.5,694 కోట్లను ఖర్చు చేయనుంది. వీబీ--జీ రామ్ జీ కింద రూ.1,750 కోట్లు, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రూ.3,800 కోట్లు, నాబార్డ్, సాస్కి, ఇతర నిధులతో రూ.2,000 కోట్లతో ఆయా పనులను ప్రభుత్వం చేపట్టనుంది.

పల్లె పండుగ 1.0 కింద 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 22,514 పశువుల షెడ్లు, 21,000 వ్యవసాయ పంట కుంటలు, 64 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల పెంపకాన్ని పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ చేపట్టింది. పల్లె పండుగ 2.0 కింద రూ. 2,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 8 వేల 300 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 15750 పశువుల షెడ్లు, 15,500 పశువుల నీటి తొట్టెలు, 86 వేల వ్యవసాయ కుంటలు, 82 వేల వ్యక్తిగత సోక్ పిట్లు, 32 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రైన్లను ఏపీ ప్రభుత్వం నిర్మించనుంది.

## శవ రాజకీయాలు చేసే స్థాయికి వైసీపీ నేతలు దిగజారారు: మంత్రి నిమ్మల

మొదటిపేజీ తరువాయి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా చనిపోతే శవ రాజకీయాలు చేసే స్థాయికి వైసీపీ నేతలు దిగజారారని ఎద్దేవా చేశారు. ఈరోజు (ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో రూ.1.98 లక్షలతో పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో రైతుల, వ్యవసాయం వైపు ఎందుకు కన్నెత్తి చూడలేదని ప్రశ్నించారు.వైసీపీ పాలనలో రైతన్నలు ధాన్యాన్ని నచ్చిన రైస్ మిల్లుకు అమ్ముకునే స్వేచ్ఛ ఉండేది కాదని మంత్రి నిమ్మల తెలిపారు. ధాన్యాన్ని అమ్మాలంటే రైస్ మిల్లుల వద్ద వారం, పది రోజుల పాటు పడిగాపులు పడాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో అన్నదాతలు ధాన్యాన్ని నచ్చిన రైస్ మిల్లుకు అమ్ముకునే స్వేచ్ఛ ఉందని వెల్లడించారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా డబ్బులను రైతన్నల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని స్పష్టం చేశారు.

## దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు.. ప్రారంభించిన అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ సమూలంగా మార్చారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గుజరాత్‌లోని సబర్మతి రైల్వేస్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటి ఎల్ఎన్‌జీ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ తన పాలనలో కుంభకోణాలు తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. మరోవైపు.. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని అన్నారు. అర్థరహితంగా మాట్లాడే హస్తం పార్టీని.. వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

"2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రైల్వే వ్యవస్థలో అనేక కొత్త సదుపాయాలను కల్పించి, దానిని ఆధునికీకరించారు. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, రాపిడ్ రైల్ సిస్టమ్, అత్యాధునిక స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. హైడ్రోజన్‌తో నడిచే రైలును ప్రారంభించడం ద్వారా.. ప్రపంచంలో ఆ సాంకేతికత కలిగిన నాలుగు దేశాల సరసన భారత్‌ను నిలిపారు. ముంబయి నుంచి వడోదర వరకు మొట్టమొదటి లాంగ్ డబుల్ స్టాక్ కంటైనర్ రైలు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. 11 వేల కిలోమీటర్ల రైలు కారిడార్‌ను నాలుగు ట్రాక్‌ల నెట్‌వర్క్‌గా మార్చుతున్నాం" అని అమిత్ షా తెలిపారు. "2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి అది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి సున్నాకి తగ్గిస్తాం. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగగా.. 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగింది. 99.6 శాతం రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ పూర్తయ్యింది" అని అమిత్ షా వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఈ కొత్త రైలు ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్), డీజిల్ రెండింటిపై నడుస్తుంది. డీజిల్ వినియోగంలో సుమారు 40 శాతాన్ని ఎల్ఎన్‌జీతో భర్తీ చేస్తుంది. డీజిల్ వినియోగం, ఇంధన ఖర్చులు, ఉద్గారాలను తగ్గించడమే లక్ష్యంగా దీన్ని ప్రవేశపెట్టారు.

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోము : మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదంపై భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ భద్రతకు ముప్పు కలిగించే ఏ చర్యనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో.. టెర్రరిజంపై దేశం అవలంభిస్తున్న విధానాన్ని ప్రధాని వివరించారు. "దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే శక్తులపై కఠినంగా వ్యవహరిస్తాం. ఉగ్రదాడులకు భారత్ తగిన సమాధానం ఇస్తోంది" అని మోదీ పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టి పదేళ్లు అవుతోందని ప్రధాని గుర్తుచేశారు. నాడు ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా 2016లో సదరు ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. రాత్రికి రాత్రే ఆపరేషన్ పూర్తి చేసి సైనికులు తిరిగి వచ్చారని చెప్పారు. ఉగ్రవాదానికి సంబంధించిన కీలక కేంద్రాలు, శిక్షణ, ఆయుధాలు, నిధుల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించారు. ఉగ్రవాదంపై పోరులో సాయుధ బలగాల ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించారు. దేశ రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రపదేశ్‌లోని యువత ఓ పురాతన బావిని శుభ్రం చేస్తున్న వీడియోను మోదీ పంచుకున్నారు. చెత్తచెదారంతో కూడిన బావిని యువకులు శుభ్రం చేస్తున్నట్లు అందులో కనిపిస్తోంది. గతంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని పురాతన బావిని శుభ్రం చేయడాన్ని మోదీ ప్రస్తావించిన విషయం తెలిసిందే.

## ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి: పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

జాతీయ భద్రత విషయంలో భారత్ ఎన్నడూ రాజీపడబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తే.. దాని ఫలితానికి సిద్ధంగా ఉండాలని పాకిస్థాన్ ను హెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది తప్ప యుద్ధాన్ని గానీ.. మరో దేశ భూభాగాన్ని గానీ కోరుకోదన్నారు. ఎవరిపైనా బెదిరింపులకూ పాల్పడబోదన్నారు. అయితే ఈ మౌనాన్ని బలహీనత అనుకుంటే తగిన రీతిలో బదులిస్తుందని హెచ్చరించారు. జాతీయ మీడియా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ఏదైనా సమస్యను పరిష్కరించడానికి మేము మొదట చర్చలను ఎంచుకుంటాము. అయినప్పటికీ దేశ ప్రజలకు హాని కలిగించే చర్యలు, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఇక చర్చలకు తావుండదు. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్ర చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా సిరిసిల్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి**
**జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ డిమాండ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 27 ప్రజాదివాస్

తెలంగాణలో 2019--2024 కాలంలో గ్రామాల అభివృద్ధి కోసం తమ సొంత నిధులు, అప్పులు తెచ్చి పనులు చేపట్టిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచుల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ మేరకు ఆయన ఒక విజ్ఞప్తి లేఖ రాశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సర్పంచుల అప్పులు, పెండింగ్ బిల్లులు న్యాయమైనవని మాట్లాడిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చి




మూడేళ్లు గడుస్తున్నా ఆ బిల్లుల విడుదలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పనులు చేశారనే సాకుతో బిల్లులు నిలిపివేయడం సరికాదని, అదే కాలంలో నిర్మించిన రాష్ట్ర సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్లతో పాటు గ్రామాల్లో చేపట్టిన రైతు వేదికలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, రోడ్లు, మిషన్ భగీరథ వంటి మౌలిక వసతులను నేటికీ ప్రజలు, అధికారులు వినియోగిస్తున్నారని గుర్తుచేశారు. అభివృద్ధి పనులు ప్రజల ఆస్తులుగా మారినప్పుడు, పనులు పూర్తి చేసిన ప్రజాప్రతినిధులకు చెల్లింపులు ఆపడం భావ్యం కాదన్నారు. సిరిసిల్ల పర్యటనను కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా, గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధిని పరిశీలించి అర్హత కలిగిన పెండింగ్ బిల్లుల విడుదలకు తక్షణ ప్రకటన చేయాలని కోరారు. గత పదేళ్లలో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు, హరితహారం, మిషన్ భగీరథ, ధాన్యపు కొనుగోలు కేంద్రాల ద్వారా సాధించిన ప్రగతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతవరకు నిధులు కేటాయించిందో శ్వేతపత్రం విడుదల చేయాలని కరుణాకర్ డిమాండ్ చేశారు. 2014కు ముందు 40 ఏళ్ల కాంగ్రెస్ పాలన వ/ం 2014 తర్వాత 10 ఏళ్ల బిఆర్ఎస్ పరిపాలనపై సిరిసిల్ల వేదికగా చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ముస్తాబాద్ / సెప్టెంబర్ 27 ప్రజా దివస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం అధ్యక్షులు తడుక బాలకిషన్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు.దేశ స్వతంత్రం కోసం,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, తెలంగాణ కోసం మంత్రి పదవిని వదిలి,తొలి తరం ఉద్యమంలో భాగస్వాములు అయినారని, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌడ కృష్ణాహరి, బిట్ల దేవానందం,గౌడ సహదేవ్, గౌడ మల్లేశం, ఆమంచి సత్యనారాయణ, ఆమంచి వంశీ, ఆడెపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్‌పై వ్యాఖ్యల వివాదం.. రామస్వామి అరెస్టు చేయాలని దళిత సంఘాల డిమాండ్

**చందుర్తిలో రాస్తారోకో, పోలీసులకు వినతిపత్రం**
**అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నాయకుల డిమాండ్, చర్యలు లేకుంటే సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరిక**

చందుర్తి మండలం / సెప్టెంబర్ 27 ప్రజాదివాస్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రామస్వామి అంబేద్కర్‌ను, దళిత సమాజాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు సామాజిక సామరస్యానికి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. అధికార పార్టీ అండదండలతో దళితులను బెదిరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా ఆరోపించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల ద్వారానే ప్రజాప్రతినిధులు ఎన్నికవుతున్నారని, అలాంటి మహనీయుడిని కించపరిచేలా మాట్లాడటం సమాజాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామస్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకుని 24 గంటల్లో అరెస్టు



చేయడంతో పాటు బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.పోలీసులు తక్షణ చర్యలు తీసుకోకపోతే ఈ నెల 30న సిరిసిల్లాలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను దళిత సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ ముత్త సంజన మహేష్



**మహిళల అక్షరాస్యతతో కుటుంబ, సమాజ అభివృద్ధి సాధ్యం**

వేములవాడ / సెప్టెంబర్ 27 ప్రజాదివాస్

చంద్రగిరి గ్రామంలోని తెట్టెకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళల కోసం నిర్వహిస్తున్న ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన సర్పంచ్, పరీక్షకు హాజరైన మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలు విద్యను అభ్యసించి అక్షరాస్యత సాధించడం ద్వారా తమ కుటుంబాలతో పాటు సమాజాభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.ఉల్లాస్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని విద్యావంతులుగా ఎదిగి, స్వయం అభివృద్ధితో పాటు సమాజ ప్రగతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న అక్షరాస్యత కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సర్కారు బడిలో చదివి.. సరిహద్దు రక్షణలో నిలిచి!

**అన్న బాటలోనే చెల్లెలు.. బీఎస్ఎఫ్ ఉద్యోగంలో హనుమాజీపేట యువతి రంజిత**
**సరిహద్దుల్లో 'రంజిత' సైనిక సేవలు.. నేడు అంతర్జాతీయ కూతుర్ల దినోత్సవం ప్రత్యేకం**

వేములవాడ / సెప్టెంబర్ 27 ప్రజాదివాస్

కూతురు ఇంటికే పరిమితం కాదని, ఆకాశంలోనే కాదు సరిహద్దుల్లోనూ సగమేనని చాటిచెబుతోంది రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేటకు చెందిన సుద్దమల్ల రంజిత. అంతర్జాతీయ కూతుర్ల దినోత్సవం సందర్భంగా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో చేరి పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతంలో దేశ రక్షణ బాధ్యతలను సమర్థవంతంగా మోస్తున్న ఈ గ్రామీణ యువతి ప్రయాణం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. హనుమాజీపేట గ్రామానికి చెందిన సుద్దమల్ల ఆనందం, లక్ష్మి



దంపతుల చిన్న కుమార్తె రంజిత, కుమారుడు రాకేష్ ఇద్దరూ తమ స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తి చేశారు. అన్న రాకేష్ ముందే బీఎస్ఎఫ్ బలగాల్లో ఎంపికై సరిహద్దుల్లో తుపాకీ పట్టి దేశాన్ని కాపాడుతుంటే, ఆ దృశ్యమే రంజితలోనూ నిండైన దేశభక్తిని రగిలించింది. అన్నయ్యనే ఆదర్శంగా తీసుకొని, తాన్కూడా దేశ సరిహద్దుల్లో కాపలా కాయాలని దృఢంగా సంకల్పించింది.డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగ వేటలో భాగంగా హైదరాబాద్ వెళ్లిన రంజిత, అక్కడ కఠోర సాధన చేసింది. నిత్యం తెల్లవారుజాము నుంచే పరుగు పందెం, వ్యాయామాలు చేస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమైంది. అచంచలమైన పట్టుదలతో శ్రమించి అనుకున్నట్లే బీఎస్ఎఫ్ ఉద్యోగం సాధించి కఠిన శిక్షణను పూర్తి చేసుకుంది. సర్కారు బడిలోనే చదువుకున్న తమ ఇద్దరు పిల్లలు ఈనాడు దేశ రక్షణ రంగంలో నిలబడటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తల్లిదండ్రులు ఆనందబాష్పాలతో తెలిపారు. కూతురు రంజిత సాధించిన విజయంతో ఊరిలో తమకు ప్రత్యేకమైన గౌరవం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. నిశ్చయమైన లక్ష్యం, కృషి ఉంటే సాధించలేనిదేమీ లేదని నిరూపించిన రంజిత ప్రయాణం నేటి యువతకు దిక్సూచిగా మారింది.

# కరీంనగర్ హాఫ్ మారథన్‌లో మెడల్ సాధించిన పాత్రికేయుడు కొమురయ్య

**- 21 కిలోమీటర్ల పరుగును 1 గంట 51 నిమిషాల్లో పూర్తి చేసిన జోగాపూర్ వాసి**
**- ఏజ్ గ్రూప్ విభాగంలోనూ అవార్డు**
**- మూడో ఏడాది వరుసగా మెడల్‌తో విశేష ప్రతిభ**

చందుర్తి మండలం / సెప్టెంబర్ 27 ప్రజాదివాస్

కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన హాఫ్ మారథన్ రన్నింగ్ రేస్‌లో చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు మ్యాకల కొమురయ్య మెడల్ సాధించి ప్రతిభ చాటారు. కరీంనగర్ రన్నర్స్ అండ్ సైకిలిస్ట్స్ ఆధ్వర్యంలో, ఐవీవై హైస్కూల్, సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, తేజస్ డిఫెన్స్ అకాడమీ సంయుక్త స్పాన్సర్‌షిప్‌లో ఈ హాఫ్ మారథన్ (21 కిలోమీటర్లు) నిర్వహించారు.ఈ పోటీలో పాల్గొన్న కొమురయ్య 21 కిలోమీటర్ల పరుగును కేవలం 1 గంట 51 నిమిషాల్లో పూర్తి చేసి మెడల్‌ను కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా ఏజ్ గ్రూప్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రత్యేక అవార్డును కూడా అందుకున్నారు.కాగా, కొమురయ్యకు హాఫ్ మారథన్ పోటీల్లో మెడల్ లభించడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2024, 2025, 2026 సంవత్సరాల్లో వరుసగా మెడల్స్ సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు. ఆయన విజయంపై గ్రామస్థులు, పాత్రికేయ మిత్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.





## ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరుబాటను విజయవంతం చెయ్యాలి..

-సర్ ప్రక్రియ ఒ ఎన్నికల సంఘం తీరుపై నిరసన

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజ్ గౌడ్

ప్రజాదివాస్



నేడు 28 న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఉదయం 10:30 గంటలకు టీపీసీసీ ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పోరుబాట నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంకన్న గారి నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "ఓట్ల చోరీ" వ్యవహారంలో సి ఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.నిరసన కార్యక్రమంలో భాగంగా సి ఈ సి శ్రీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కు పాటుపడాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశం అన్నారు.పారదర్శకమైన ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియపై ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన వ్యక్తం చెయ్యడం జరుగుతుంధన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్‌లో మెగా రక్తదాన శిబిరం

ప్రజాదివాస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాధినేతగా 25 సంవత్సరాల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో పరకాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 40 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవ పట్ల తమ బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి,హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పేసరు విజయ్ చందర్ రెడ్డి చేతుల మీదుగా వేల్పుల రాజ్ కుమార్ సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, దేవునూరు మేఘనాథ్ ఆర్.పీ. జయంతి లాల్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, యర్రం రామన్న, ముల్కా ప్రసాద్, సిరంగి సతీష్, గోగుల రాజి రెడ్డి, గండు ముఖేష్, గండు పరశురాం, ముత్యాల రాజశేఖర్,సాంబ్రాణి చరణ్, కొత్తపెల్లి శివ, బాణాల శ్రీనివాస్, ప్రవీణ్, సురేష్, బత్తుల సుమంత్, దామసాని మనోజ్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానం సేవే సంకల్పం సమాజమే మన బాధ్యత" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

## స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ..

- 111వ జయంతి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ యాదగిరి

ప్రజాదివాస్



జవహర్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి డాక్టర్ యాదగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ... "స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట స్ఫూర్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు దిక్సూచిగా నిలిచిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి త్యాగం, స్థైర్యం చిరస్మరణీయం. ఆయన ప్రజాసేవకు, పోరాటాలకు గుర్తుగా ప్రభుత్వం 'శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం' ఏర్పాటు చేయడం ఆయనకు లభించిన తగిన గౌరవానికి నిదర్శనం" అని అన్నారు.పోరాట స్ఫూర్తికి, ప్రజాసేవా నిబద్ధతకు ప్రతీకగా నిలిచి, భావితరాలకు మార్గదర్శకంగా నిలిచిన ఆ మహనీయుని బాటలో నేటి యువత నడవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో వెంకన్న, చంద్రమౌళి, శ్రీధర్, కటికం శ్రీనివాస్, మల్లేష్, శ్రీధర్, పవన్,భాను, కుమార్, వెంకటేష్,సీత కాళిదాసు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కొట్టంగా.. తాగుబోతుల అడ్డాగా సిరిసిల్ల కొత్త బస్టాండ్

బస్టాండ్ను శుభ్రం చేయకుంటే ధర్నా: సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్

రోడ్లపై పశువులను నివారించాలి: మున్సిపల్ అధికారులకు సీపీఎం డిమాండ్

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 27

ప్రజాదివాస్

సిరిసిల్ల కొత్త బస్టాండ్ పశువుల కొట్టంగా, తాగుబోతులకు అడ్డాగా మారిందని సీపీఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్ విమర్శించారు. ఆదివారం ఆయన కొత్త బస్టాండ్‌ను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్ ప్రాంగణమంతా పశువుల మలమూత్రాలు, తీవ్ర దుర్వాసనతో నిండిపోయి ప్రయాణికులు నిలబడే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం





చేశారు. రాత్రి వేళల్లో బస్టాండ్‌లోకి పశువులతో పాటు తాగుబోతులు చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. డిపో మేనేజర్ (డీఎం) స్పందించి బస్టాండ్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, రాత్రి సమయంలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి పశువులు, అపరిచిత వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రోడ్లపై పశువులను నివారించాలి:**

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పట్టణంలో పశువులు రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నాయని, దీనివల్ల మార్కెట్‌లో రైతులు, రహదారులపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పశువులను రోడ్లపైకి వదిలేసే యజమానులపై చర్యలు తీసుకోవాలని, అనాథ పశువులను గోశాలలకు తరలించాలని కోరారు. బస్టాండ్ నిర్వహణను మెరుగుపరచకపోతే ప్రయాణికులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రతిభ పురస్కారాల ప్రదానం.. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 27

ప్రజాదివాస్

విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆకాంక్షించారు. శ్రీ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసి, ఘనంగా






సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని రెడ్డి సామాజికవర్గం విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణించాలని, సమాజ పురోగతికి సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక వర్గ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణా రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ స్వరూపారెడ్డి, సింగిల్ విండో ఛైర్‌పర్సన్ వన్నెల మమత, మున్సిపల్ కౌన్సిలర్ జ్యోతి, జిల్లా ఉత్తమ సర్పంచ్ అర్పితారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, కోర్ కమిటీ సభ్యులు పుర్మాని రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, బాధ్యులు రాఘవరెడ్డి, తిరుమలరెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రమోదారెడ్డి, నీలిమారెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులైన అమ్మలకు 'అక్షర మాల' శుభపరిణామం

-అమ్మలకు అక్షర జ్ఞానం తోడే సమాజాభివృద్ధి: మానుక సత్యం

-కోనరావుపేటలో ఘనంగా 'అమ్మకు అక్షర మాల' పరీక్షలు

కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 27

ప్రజాదివాస్

నిరక్షరాస్యులైన అమ్మలకు అక్షర జ్ఞానం అందించేందుకు 'అమ్మకు అక్షర మాల' కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన అక్షర మాల పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, పల్లెల్లో ఉండే మహిళా సమాఖ్యలు, సెర్ప్ పొదుపు సంఘాల సభ్యుల్లో చాలామంది నిరక్షరాస్యులే ఉన్నారని తెలిపారు. వారికి బ్యాంకు లావాదేవీలు నిర్వహించడం, సంతకం చేయడం, గ్రూపుల్లో రుణాలు, ఇతర తీర్మానాలు రాసుకోవడం వంటి వాటికి అక్షర జ్ఞానం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం, సెర్ప్ అధికారులు, గ్రామీణ సీఏలు, వీవోఏల ద్వారా ఈ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కోనరావుపేట మండలంలో 1500 మందికి పైగా ఉన్న నిరక్షరాస్యులకు అక్షరాలు



నేర్పిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బావుసాయిపేట సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా, కమ్మరి స్వప్న, నిమ్మపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దర్ర రవి యాదవ్, నాయకుడు అమరం జనార్దన్ రెడ్డి, సీఏలు జ్యోత్స్న, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం వరసిద్ధి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

ప్రజాదివాస్

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగ విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం

ముఖ్య అతిథి సోయం వీరభద్రం ని శాలువ తో సత్కారించిన సొసైటీ గణేష్ ఉత్సవ కమిటీ,గ్రామస్థులు దమ్మపేట మండల కేంద్రం లో వినాయక ఫంక్షన్ హాల్ నందు పొట్టా వారి ఓణీల వేడుక మరియు పంచల వేడుక కార్యక్రమం కి హాజరుఅయిన చిన్నారులను ఆశీర్వధిశీ చిన సోయం వీరభద్రం

ములకలపల్లి (మండలం) జగన్నాధపురం( గ్రామం) లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు



సోయం వీరభద్రం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సోయం వీరభద్రం ని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం లింగాలపల్లి గ్రామానికి చెంధినా పొట్టా రవికుమార్ - నాగమణి దంపతుల కుమార్తె చి"చైత్రశ్రీసాయి" ఓణిల వేడుక వారి కుమారుడు "భువన్ కార్తీక్ సాయి" కి పంచల వేడుక దమ్మపేట మండలం కేంద్రశీ లో వినాయక ఫంక్షన్ హాల్ నందు జరిగే కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వధిశీ చిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం.ఈ కార్యక్రమం లో కట్రశీ.స్వామి ధోర మాజీ ఎంపీటీసీ తోకల గోపయ్య,అంకంపాలెం సర్పంచ్ మోకళ్ళ గురుమూర్తి ,కర్నాటి. రమేష్, చారి,సత్యం,వూకే బుల్లిబాబు, వాడే.వెంకటేష్,తాటి జగన్ (రమణ) ,సోయం బొడప్ప,వూకే రవి,మడకం శ్రీనురావు ,లోకేంద్ర,మిడియం. వెంగళరావు,సున్నం శ్రీనివాసరావు,పాయం సూర్యం,ఈసశీ. వెంకటేష్ మరియు యువకులు పాల్గొన్నారు

25

# ఆపదలో అండగా..

- చివరి మజిలీలో తోడుగా!లి
- ఉచిత ఫ్రీజర్ బాక్సులతో బాధిత కుటుంబాలకు చేయూతలి
- పిల్లిమేటి సుమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలులి
- అత్యవసర వేళల్లో సహాయం..
- తీర ప్రాంత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాదివాస్

మనిషి జీవిత ప్రయాణంలో సుఖదుఃఖాలు సహజం. అయితే ఆప్తుడిని కోల్పోయిన కుటుంబానికి ఆ విషాదం తీరని లోటుగా మిగులుతుంది.

అలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తనవంతు సహాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు చిట్టమూరు మండలానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు పిల్లిమేటి రమేష్. సేవా భావంతో ఏర్పాటు చేసిన పిల్లిమేటి సుమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. చివరి మజిలీలో ఉచిత ఫ్రీజర్ బాక్సుల సేవ మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉండే సమయంలో వారికి అవసరమైన సహాయం అందించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఫ్రీజర్ బాక్సుల సేవను అందుబాటులోకి తీసుకొచ్చారు. చిట్టమూరు మండలం, పరిసర గ్రామాల్లో ఎవరైనా మృతి చెందిన సందర్భంలో బాధిత కుటుంబాల నుంచి ఎలాంటి రుసుము తీసుకోకుండా అవసరమైన సమయంలో ఫ్రీజర్ బాక్సులను ఉచితంగా అందిస్తున్నారు. ఆప్తుడిని కోల్పోయి కన్నీరుమున్నీరుగా ఉన్న కుటుంబానికి ఆ సమయంలో అందే చిన్నపాటి సహాయం కూడా ఎంతో విలువైనదిగా మారుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన పిల్లిమేటి రమేష్.. అవసరమైన కుటుంబాలకు వీలైనంత త్వరగా ఫ్రీజర్ బాక్సులను అందిస్తూ వారికి కొంత ఊరటనిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రచారానికి దూరంగా.. సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను ప్రచారం కోసం కాకుండా సామాజిక బాధ్యతగా నిర్వహించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు చెబుతున్నారు. తాను సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజానికి ఉపయోగపడేలా చేయాలనే ఆలోచనతో పిల్లిమేటి రమేష్ ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. మనకున్న దానిలో కొంతైనా అవసరంలో ఉన్నవారికి ఉపయోగపడితే అదే నిజమైన సేవ' అనే భావనతో ప్రజలకు అండగా నిలుస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడం వంటి కార్యక్రమాలను తన పరిధిలో కొనసాగిస్తున్నారు. పేదలకు వైద్య సేవలు ఫ్రీజర్ బాక్సుల సేవతో పాటు చిట్టమూరు మండలం, పరిసర ప్రాంత గ్రామాల్లో అవసరమైన ప్రజలకు తనవంతు సహాయాన్ని అందిస్తున్నారు. ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో పేదలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు, ప్రాథమిక వైద్య సేవలు అందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని పేదలకు ఇటువంటి శిబిరాలు ఉపయోగకరంగా ఉంటున్నాయి. ఆపదలో పలకరింపే పెద్ద చేయూత బాధలో ఉన్న సమయంలో పలకరించే మాట, ఆపదలో అందించే చేయూత ఎంతో విలువైనవని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కుటుంబంలో మరణం సంభవించిన సమయంలో బాధితుల పరిస్థితిని అర్థం చేసుకుని వారికి అవసరమైన సహాయం అందించడం మానవత్వానికి ప్రతీకగా




నిలుస్తుందని స్థానికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో పిల్లిమేటి సుమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న ఉచిత ఫ్రీజర్ బాక్సుల సేవతో పాటు ఇతర సహాయ కార్యక్రమాలు చిట్టమూరు ప్రాంతంలో సామాజిక సేవకు ఒక ఉదాహరణగా నిలుస్తున్నాయి. సేవా దృక్పథం పలువురికి స్ఫూర్తి సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో పిల్లిమేటి రమేష్ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు స్థానికంగా పలువురి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అత్యవసర సమయంలో అవసరమైన వారికి అండగా నిలవడం, చివరి మజిలీలో బాధిత కుటుంబాలకు తోడుగా ఉండటం, పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం వంటి కార్యక్రమాల ద్వారా తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ప్రచార ఆర్భాటాలకు దూరంగా.. సాధ్యమైనంత మేరకు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడమే లక్ష్యంగా పిల్లిమేటి సుమ చారిటబుల్ ట్రస్ట్ సేవలు కొనసాగుతున్నాయి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరిన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులోకి రావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.
8

# జోగిపేటలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

- చేనేత సహకార సంఘంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



ప్రజాదివాస్

అందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపల్ జోగిపేట పట్టణం లో పద్మశాలి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జోగిపేట పట్టణంలోని చేనేత సహకార సంఘ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యులు, నేతన్నలు, కులస్తులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం, చేనేత కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బాపూజీ సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పద్మశాలి కుల అభ్యున్నతికి, చేనేత రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, ప్రతి ఏటా జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చిట్యాల మధు, మెట్టు రమేష్, పడిగే సత్యం, అనంత రాజ్, గొంగ కృష్ణ, బండారు లక్ష్మి, మంత్రి ఇందిరా, పద్మశాలి కులస్తులు కోషికే సత్యం, పులగం శ్రీనివాస్, లక్ష్మణ్, పెద్దశాలి రాజేందర్, వెంకట నర్సింగ్ రమేష్, చేనేత కార్మికులు ఏశాల నారాయణ తదితర పలువురు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబును కలిసిన కాకినాడ చాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు

ప్రజాదివాస్

కాకినాడ చాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకినాడలో వాణిజ్యం, పరిశ్రమలు, రైస్ మిల్లింగ్ రంగానికి సంబంధించిన అంశాలపై ప్రతినిధులు ఎంపీతో చర్చించారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ.. వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో పాటు సమాజం పట్ల కూడా వ్యాపారవేత్తలు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కాకినాడ అభివృద్ధిలో వాణిజ్య, పారిశ్రామిక వర్గాలు భాగస్వాములై, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పన, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని



సూచించారు. కాకినాడ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గడ్డం మహేష్, డైరెక్టర్లు దంటు భాస్కర, పి. వెంకటేశ్వరరావు, శ్రీరామ్ నాగభవతి, సీతారాం కేవీఎస్, స్టీమర్ ఏజెంట్స్ అసోసియేషన్ చైర్మన్ టి. రామచంద్రరావు, కస్టమ్ హౌస్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ తదితరులు ఎంపీని కలిశారు. కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు నున్న రామకృష్ణ, కార్యదర్శి మొగలి అప్పారావు (నాని), కోశాధికారి పెద్దిరెడ్డి బాబ్జీ, ఉపాధ్యక్షుడు పేకేటి నాగేశ్వరరావు, కాకినాడ ఏరియా అధ్యక్షుడు రుద్రయ్య చౌదరి, అప్‌ల్యాండ్ ఏరియా అధ్యక్షుడు గుమ్మళ్ల సత్యన్నారాయణ, కార్యదర్శి అడ్డాల వెంకన్నబాబు, పిఠాపురం--తుని ఏరియా ఉపాధ్యక్షుడు గుండుబిల్లి చిన్నతో పాటు పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ రంగానికి సంబంధించిన అంశాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ ఆవిర్భావ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

- దళిత జర్నలిస్టులంతా ఐక్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలి
- భద్రాద్రి కొత్తగూడెం మాజీ చైర్ పర్సన్ సీతాలక్ష్మి
- టీబీజీకేఎస్ కాపు కృష్ణ



ప్రజాదివాస్

దళిత జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత లక్ష్యంగా దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఫ్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు కాశ పోగు జాన్ ఆధ్వర్యంలో పనిచేస్తుండటం అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీత లక్ష్మి టీబీజీకే కాపు కృష్ణ దళిత జర్నలిస్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తాళ్ల వినోద్ బాబు ఆధ్వర్యంలో ఫోరం 11వ ఆవిర్భావ రాష్ట్ర మహాసభల గోడ పోస్టర్‌ను మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి టీబీజీకేఎస్ కాపు కృష్ణఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ దళిత జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషదాయకమన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటూ సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 7వ తేదీన ఈ 11వ ఆవిర్భావ రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, జిల్లా జనరల్ సెక్రటరీ అరుణ్ తేజ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి రిషి తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో A1ఇంటీరియర్స్ సంస్థని ప్రారంభించిన శ్రీ మర్రి రాజశేఖర్

ప్రజాదివాస్

పట్టణంలోని ఫైర్ స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఞూ1 ఇంటీరియర్స్ (సీలింగ్ షాప్) సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,సంస్థను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ , అతిథులుగా పాల్గొన్న కరణం విజయకుమార్ ఈ సందర్భంగా ఞూ1 ఇంటీరియర్స్ నిర్వాహకులు మొగల్ యాసిన్, మొగల్ అబ్దుల్లా, మొగల్ జాస్మిన్, పఠాన్ అల్లాబక్షు, పఠాన్ హుస్సేన్, పఠాన్ బాజీ గార్లు మాట్లాడుతూ... గృహాలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలకు ఫాల్ సీలింగ్, వాల్ పేపర్స్, గ్లాస్ పేపర్స్,ఞఎజ, ఙూఎజ తదితర ఇంటీరియర్ డిజైనింగ్ పనులను నిపుణులైన సిబ్బందితో నాణ్యతతో,



ఆకర్షణీయంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆధునిక డిజైన్లతో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఇంటీరియర్ అలంకరణ సేవలను అందిస్తామని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఞూ1 ఇంటీరియర్స్ సంస్థ మరింత అభివృద్ధి సాధించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలనినిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన మర్రి రాజశేఖర్ ఆకాంక్షించారు. లిఈ కార్యక్రమంలో సాతులూరి కోటి , బీడింగ్ కరీముల్లా , నిడమానూరి హనుమంతరావు , పేర్ల శరత్ చంద్ లి తదితరులున్నారు.

# బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది -డా.కామినేని, జయమంగళ





ప్రజాదివాన్
బీసీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కైకలూరు ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ డా. కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. కైకలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు మండవల్లి మండలం, లోకుమూడి గ్రామంలోని దత్తాశ్రమంలో ఆదివారం "బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం" నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామినేని శ్రీనివాస్, జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న బీసీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ రుణాలు నేరుగా అందిస్తున్నామని తెలిపారు. బీసీ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవ శంకర్రావు, ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్, జయమంగళ వెంకటరమణతో పాటు పార్టీలకు అతీతంగా పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం లోని కలిదిండి, కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి ప్రాంతాలకు చెందిన బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీసీ సంఘాల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ సహాయం తదితర అంశాలపై సమావేశంలో నాయకులు చర్చించారు. బీసీ వర్గాల ఐక్యత, సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

**- ఆర్టీసీ డిపోలో నషా ముక్త్ యువ భారత్ అవగాహన కార్యక్రమం**




ప్రజాదివాన్
మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు సూచించారు. నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా 100 ఆదివారాల కార్యక్రమంలో 8వ ఆదివారం కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడకుండా యువత సానుకూల ఆలోచనలు, క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ప్రయాణికులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రయాణికులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి

**- చిలకలూరిపేటలో పోలీసుల భారీ బైక్ ర్యాలీ**





ప్రజాదివాన్
పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. పోలీసు సిబ్బంది హెల్మెట్లు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్ఆర్టీ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ చౌత్రా సెంటర్, కళామందిర్ సెంటర్, క్లాక్ టవర్ సెంటర్, అడ్డరోడ్ సెంటర్ మీదుగా తిరిగి ఎన్ఆర్టీ సెంటర్ వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర సాగింది.

**"హెల్మెట్ ఉంటే ప్రాణానికి భీమా"**

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి" అంటూ నినాదాలు చేస్తూ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్ర గాయాల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ రమేష్ మాట్లాడుతూ.. ఒక ప్రమాదం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# విద్యా విప్లవానికి బాటలు వేసిన దొమ్మేటి వెంకటరెడ్డి

**-మూలలంకలో ఘనంగా విగ్రహావిష్కరణ**

ప్రజాదివాన్





సమాజంలో విద్యా విప్లవానికి నాంది పలికి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త, శెట్టిబలిజ సమాజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి చిరస్మరణీయుడని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, మూలలంక గ్రామంలో ఆదివారం దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి డా. కామినేని శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కామినేని శ్రీనివాస్ తొలుత మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. గొప్ప చారిత్రక నేపథ్యం కలిగిన మహానుభావుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసించి, విద్యా ప్రగతికి కృషి చేసిన ఆయన అట్టడుగు వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సును తన ధ్యేయంగా చేసుకుని పనిచేసిన దొమ్మేటి వెంకటరెడ్డి వంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి సేవలు, ఆశయాలను భావితరాలకు తెలియజేయడం ద్వారా వారి స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. శెట్టిబలిజ సమాజం దశాబ్దాలుగా కోరుకుంటున్న ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని డా. కామినేని శ్రీనివాస్ తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని (మార్చి 23వ తేదీన) రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక జీఓ జారీ చేసిందని చెప్పారు. ఇది ఆయన సేవలకు దక్కిన గౌరవానికి నిదర్శనమన్నారు. అలాగే దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కేవలం ఒక మహనీయుడిని స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆశయాలను భావితరాలకు అందించే గొప్ప బాధ్యతకు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, కైకలూరు నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేమవరప్పాడు బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో రామాలయం వద్ద అఖండ అన్న సమారాధన





ప్రజాదివాన్ :
ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, వేమవరప్పాడు గ్రామంలో రోడ్డుమీద బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. బోయిన హేమంత్ ఆధ్వర్యంలో గత 9 రోజులుగా ప్రత్యేక పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం వేమవరప్పాడు రామాలయం వద్ద "అఖండ అన్న సమారాధన" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల పిండివంటలతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్న సమారాధనలో సుమారు 3,000 మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పి.జి.ఎస్. మాల్యాద్రి, కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ పెనుమత్స త్రినాథ్ రాజు, కైకలూరు సీఐ రామకృష్ణ, ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది, భీమవరం వాస్తవ్యులు ఆర్.ఎస్.ఎస్. ప్రముఖులు డాక్టర్ వేగి రామకృష్ణంరాజు, ఏలూరు పార్లమెంట్ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయిన గోవర్ధన్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి అడవి ప్రసాద్ తదితర గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ తదితరులు హాజరయ్యారు. ఈ వినాయక చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు అఖండ అన్న సమారాధనకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వేమవరప్పాడులో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వాహకులు, బస్టాండ్ యూత్ సభ్యులను గ్రామ పెద్దలు, భక్తులు అభినందించారు.

# మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా గాజుల అనిల్

**- నియామకంపై చిలకలూరిపేట మెగా అభిమానుల్లో హర్షం**



ప్రజాదివాన్
చిలకలూరిపేటకు చెందిన మెగా అభిమాని గాజుల అనిల్ మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా పలువురు మెగా అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిలకలూరిపేటలో గత కొన్ని సంవత్సరాలుగా మెగా కుటుంబానికి చెందిన హీరోల సినిమాలు విడుదలైన ప్రతి సారి తనదైన శైలిలో మెగా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపడంలో గాజుల అనిల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మెగా హీరోల పట్ల తన అభిమానాన్ని కార్యక్రమాల రూపంలో చాటుకుంటూ అభిమానులను ఏకం చేయడంలోనూ ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా గాజుల అనిల్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల చిలకలూరిపేట మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పదవితో మెగా అభిమానుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ పలువురు అభిమానులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
28-09-2026

# పాటే ఆయుధంగా.. గళమే గుర్తింపుగా మద్నూర్ యువ గాయని గల్కట్వార్..

**-సంధ్యారాణి ప్రస్థానం.. నేటి యువతకు స్ఫూర్తిదాయకం**




ప్రజాదివాస్
మారుమూల ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబం నుంచి వచ్చి తన గళంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది మద్నూర్ యువ గాయని గల్కట్వార్ సంధ్యారాణి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ చదువును కొనసాగిస్తూనే జానపద కళను తన అభిరుచిగా మలుచుకుని ముందుకు సాగుతోంది.మద్నూర్ మండల కేంద్రానికి చెందిన సంధ్యారాణి తండ్రి సాయిలు ఆటో డ్రైవర్ కాగా, తల్లి సవిత వ్యవసాయ కూలీ. బిచ్కుందలో 2021లో బీఈడీ, 2024లో కామారెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధమవుతూనే పాటల రంగంలో తనదైన ముద్ర వేస్తోంది.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరా మహిళా శక్తి' పథకంపై రూపొందించిన చైతన్య గీతాన్ని ఆలపించి అధికారులు, మహిళా సంఘాల నుంచి ప్రశంసలు అందుకుంది. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా సాగిన ఈ పాట శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది.గతంలో 'మోగిన నగారాఓటరు చైతన్య గీతాలు' కార్యక్రమం ద్వారా ఓటు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించింది. తెలంగాణ రచయితల వేదిక, ప్రజా గాయకుడు గద్దర్ రెండో వార్షికోత్సవ మహాసభల్లో పాటలు పాడి విమలక్క చేతుల మీదుగా సత్కారం పొందింది. అలాగే 'రేలా రే రేలా' కార్యక్రమంలో 'బండెనుక బండి కట్టి' పాటతో ప్రేక్షకులను అలరించింది.సంధ్యారాణి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్, సీపీ సాయి చైతన్య, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సాంస్కృతిక కళాకారుడు అష్టా గంగాధర్ తదితరులు ఆమెను అభినందించారు.పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, జానపద కళను కాపాడుతూ ముందుకు సాగుతున్న సంధ్యారాణి నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**

ప్రజాదివాస్
కామారెడ్డి పట్టణంలోని సి.ఎస్. చర్చి ఎదుట ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు.సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.బహుజన సమాజ నేతలు కొత్తపల్లి మల్లయ్య, క్యాతం సిద్ధిరాములు, బీసీ సంఘ నాయకులు



శివరాములు, శంకర్, రాజయ్య, నాగరాజు, శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సరిగాద లక్ష్మీనర్సయ్య, పట్టణ అధ్యక్షులు సబ్బని కృష్ణహరి, స్వామి, రాజయ్య,(డి.బి.సి.డి.ఓ.) నర్సయ్య, (ఏ.బి.సి.డి.ఓ) చక్రధర్, నరేష్, పవన్, సునీత, స్వామి, విజయశాంతి, కృష్ణ ప్రసాద్, శాంతయ్య, శ్రీకర్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

# ఉల్లాస్‌ప్లాంట్ పరీక్షలకు విశేష స్పందన..

**-15,556 మంది మహిళల హాజరు..**
**99.5 శాతం అటెండెన్స్**

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లాలో ఉల్లాస్‌ప్లాంట్ పరీక్షలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఏ. టి.ఎస్.ఈ.ఆర్ ఆధ్వర్యంలో ఉల్లాస్"అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా నీ ఓ స్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు. జిల్లాలోని 25 మండలాల్లో 520 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యారు. గత నెల రోజులుగా చదవడం, రాయడం రాని మహిళలను గుర్తించి, వి.ఓ.ఏ.ఎస్. స్వచ్ఛంద ఉపాధ్యాయులుగా రాత్రివేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి అక్షరాస్యతపై శిక్షణ అందించారు.జిల్లావ్యాప్తంగా మొత్తం 15,634 మంది అభ్యాసకులను పరీక్షలకు సిద్ధం చేయగా, 15,556 మంది మహిళలు పరీక్షలకు





హాజరయ్యారు. దీంతో 99.5 శాతం హాజరు నమోదైంది. మహిళల నుంచి "అమ్మకు అక్షరమాల" పరీక్షలకు విశేష స్పందన లభించింది.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు డి.ఆర్.డి.ఏ. టి.ఎస్.ఈ.ఆర్.పి అధికారులు మండలాల వారీగా బాధ్యతలు చేపట్టారు. డి.ఆర్.డి.ఏ. అదనపు డి ఆర్ డి ఓ కె.పి. విజయలక్ష్మి గాంధారి, బాన్సువాడ, బీర్కూర్, మహ్మద్‌నగర్ మండలాల్లోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. టాస్ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ రవీందర్, కామారెడ్డి జిల్లా ఉల్లాస్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ శుభం క్షేత్రస్థాయిలో పర్యటించారు.సదాశివనగర్ జడ్.పి.హెచ్.ఎస్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని నిజామాబాద్ జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు ఏ. పురుషోత్తం పరిశీలించారు. మెప్మా పరిధిలో పి.డి. శ్రీధర్ రెడ్డి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు సైతం పరీక్షా కేంద్రాలను సందర్శించి మహిళలకు ప్రశ్నపత్రాలు, పెన్నులు అందజేసి పరీక్షలను ప్రారంభించారు.పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఎస్.ఈ.ఆర్.పి. సిబ్బంది, డిపిఎం లు, ఏపిఎం లు, సి.సి.లు, వి.వో.ఏ.ఎస్ ఏం.ఈ.పి.ఎం.ఏ. సిబ్బంది, ఆర్.పి.సి. తదితరులను డి.ఆర్.డి.వో. పి.దామోదర్ అభినందించారు.ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచి, సామాజికంగా, ఆర్థికంగా మరింత సాధికారత సాధించేలా కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# విశ్వనాథపురంలో ఫుడ్ మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



ప్రజాదివాస్
గీసుగొండ మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో ఫుడ్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి అనుకూలమైన ప్రాంతాన్ని , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏ. ప్రియాంక అనిల్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా ఫుడ్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, మార్కెటింగ్ వసతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.ఫుడ్ మార్కెట్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు అందడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం, వ్యాపార కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా




ఎస్పీ మాట్లాడుతూ.. దేశసేవ, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలపాటు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఇల్లు, ఆస్తులను సైతం ఉద్యమ కార్యకలాపాలకు వినియోగించి స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం చిరస్మరణీయమన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ నిబద్ధత, త్యాగం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత సమాజానికి ఉపయోగపడే మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీపీఓ సిబ్బంది, వివిధ పోలీస్ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సంకల్పం పరిశుభ్రతే లక్ష్యం సర్పంచ్ జైపాల్ నాయక్

ప్రజాదివాస్
చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో స్వచ్ఛతహి సేవ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు గౌ "డాక్టర్ సుధాకర్ నాయక్ సార్ ×=ా ఆదాయపన్ను శాఖ కమిషనర్ గారి ఆదేశానుసారం బొమ్మరెడ్డిగూడెం 17 వ వారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్,మాజీ కౌన్సిలర్ మోహన్ లాల్,జీవవైవిధ్య పరిరక్షణ కమిటీ మెంబర్ మూడ్ శివజి, సంతోష్,దీక్ష మహారాజ్ లు సురేందర్,జాదావత్ శివాజీ,బాబులల్ సురేష్,చందు,రమేష్, అవినాష్ గౌతమ్,నేనావత్ సతీష్,జాదావత్ ప్రభు,మూడ్ పాండు, పీఈటి సోనేష్, విద్యార్థులు పాల్గొన్నారు

# సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ ఆ డ్రైవ్..97 మందిపై కేసులు

ప్రజాదివాస్
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్



తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ాణజ్రా అడ్మి న్, జి నర్హటందర ఈ డ్రైవ్‌లో భాగంగా 97 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.76 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,15 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే - 79 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -12 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -06 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (21.09.2026ె శీ 26.09.2026) లో 89 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.03 మందికి జరిమానా, జైలు శిక్ష, 01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,85 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# పాటే ఆయుధంగా.. గళమే గుర్తింపుగా మద్నూర్ యువ గాయని గల్కట్వార్..

**-సంధ్యారాణి ప్రస్థానం.. నేటి యువతకు స్ఫూర్తిదాయకం**

ప్రజాదివాస్
మారుమూల ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబం నుంచి వచ్చి తన గళంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది మద్నూర్ యువ గాయని గల్కట్వార్ సంధ్యారాణి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ చదువును కొనసాగిస్తూనే జానపద కళను తన అభిరుచిగా మలుచుకుని ముందుకు సాగుతోంది.మద్నూర్ మండల కేంద్రానికి చెందిన సంధ్యారాణి తండ్రి సాయిలు ఆటో డ్రైవర్ కాగా, తల్లి సవిత వ్యవసాయ కూలీ. బిచ్కుందలో 2021లో బీఈడీ, 2024లో కామారెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధమవుతూనే పాటల రంగంలో తనదైన



ముద్ర వేస్తోంది.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరా మహిళా శక్తి' పథకంపై రూపొందించిన చైతన్య గీతాన్ని ఆలపించి అధికారులు, మహిళా సంఘాల నుంచి ప్రశంసలు అందుకుంది. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా సాగిన ఈ పాట శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది.గతంలో 'మోగిన నగారాఓటరు చైతన్య గీతాలు' కార్యక్రమం ద్వారా ఓటు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించింది. తెలంగాణ రచయితల వేదిక, ప్రజా గాయకుడు గద్దర్ రెండో వార్షికోత్సవ మహాసభల్లో పాటలు పాడి విమలక్క చేతుల మీదుగా సత్కారం పొందింది. అలాగే 'రేలా రే రేలా' కార్యక్రమంలో 'బండెనుక బండి కట్టి' పాటతో ప్రేక్షకులను అలరించింది.సంధ్యారాణి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్, సీపీ సాయి చైతన్య, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సాంస్కృతిక కళాకారుడు అష్టా గంగాధర్ తదితరులు ఆమెను అభినందించారు.పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, జానపద కళను కాపాడుతూ ముందుకు సాగుతున్న సంధ్యారాణి నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.
2

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా



ఎస్పీ మాట్లాడుతూ.. దేశసేవ, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలపాటు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఇల్లు, ఆస్తులను సైతం ఉద్యమ కార్యకలాపాలకు వినియోగించి స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం చిరస్మరణీయమన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ నిబద్ధత, త్యాగం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత సమాజానికి ఉపయోగపడే మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీపీఓ సిబ్బంది, వివిధ పోలీస్ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**

ప్రజాదివాస్
కామారెడ్డి పట్టణంలోని సి.ఎస్. చర్చి ఎదుట ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు.సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.బహుజన సమాజ నేతలు కొత్తపల్లి మల్లయ్య, క్యాతం సిద్దిరాములు, బీసీ సంఘ నాయకులు



శివరాములు, శంకర్, రాజయ్య, నాగరాజు, శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సరిగాద లక్ష్మీనర్సయ్య, పట్టణ అధ్యక్షులు సబ్బని కృష్ణహరి, స్వామి, రాజయ్య,(డి.బి.సి.డి.ఓ.) నర్సయ్య, (ఏ.బి.సి.డి.ఓ) చక్రధర్, నరేష్, పవన్, సునీత, స్వామి, విజయశాంతి, కృష్ణ ప్రసాద్, శాంతయ్య, శ్రీకర్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

# స్వచ్ఛతే సంకల్పం పరిశుభ్రతే లక్ష్యం సర్పంచ్ జైపాల్ నాయక్

ప్రజాదివాస్
చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో స్వచ్ఛతహి సేవ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు గౌ "డాక్టర్ సుధాకర్ నాయక్ సార్ ×=ూ ఆదాయపన్ను శాఖ కమిషనర్ గారి ఆదేశానుసారం బొమ్మరెడ్డిగూడెం 17 వ వారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్,మాజీ కౌన్సిలర్ మోహన్ లాల్,జీవవైవిధ్య పరిరక్షణ కమిటీ మెంబర్ మూడ్ శివజి, సంతోష్,దీక్ష మహారాజ్ లు సురేందర్,జాదావత్ శివాజీ,బాబులల్ సురేష్,చందు,రమేష్, అవినాష్ గౌతమ్,నేనావత్ సతీష్,జాదావత్ ప్రభు,మూడ్ పాండు, పీఈటి సోనేష్, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉల్లాస్‌ప్లాంట్ పరీక్షలకు విశేష స్పందన..

**-15,556 మంది మహిళల హాజరు..**
**99.5 శాతం అటెండెన్స్**

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లాలో ఉల్లాస్‌ప్లాంట్ పరీక్షలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఏ. టి.ఎస్.ఈ.ఆర్ ఆధ్వర్యంలో ఉల్లాస్"అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా నీ ఓ స్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు. జిల్లాలోని 25 మండలాల్లో 520 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యారు. గత నెల రోజులుగా చదవడం, రాయడం రాని మహిళలను గుర్తించి, వి.ఓ.ఏ.ఎస్. స్వచ్ఛంద ఉపాధ్యాయులుగా రాత్రివేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి అక్షరాస్యతపై శిక్షణ అందించారు.జిల్లావ్యాప్తంగా మొత్తం 15,634 మంది అభ్యాసకులను పరీక్షలకు సిద్ధం చేయగా, 15,556 మంది మహిళలు పరీక్షలకు



హాజరయ్యారు. దీంతో 99.5 శాతం హాజరు నమోదైంది. మహిళల నుంచి "అమ్మకు అక్షరమాల" పరీక్షలకు విశేష స్పందన లభించింది.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు డి.ఆర్.డి.ఏ. టి.ఎస్.ఈ.ఆర్.పి అధికారులు మండలాల వారీగా బాధ్యతలు చేపట్టారు. డి.ఆర్.డి.ఏ. అదనపు డి ఆర్ డి ఓ కె.పి. విజయలక్ష్మి గాంధారి, బాన్సువాడ, బీర్కూర్, మహ్మద్‌నగర్ మండలాల్లోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. టాస్ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ రవీందర్, కామారెడ్డి జిల్లా ఉల్లాస్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ శుభం క్షేత్రస్థాయిలో పర్యటించారు.సదాశివనగర్ జడ్.పి.హెచ్.ఎస్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని నిజామాబాద్ జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు ఏ. పురుషోత్తం పరిశీలించారు. మెప్మా పరిధిలో పి.డి. శ్రీధర్ రెడ్డి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు సైతం పరీక్షా కేంద్రాలను సందర్శించి మహిళలకు ప్రశ్నపత్రాలు, పెన్నులు అందజేసి పరీక్షలను ప్రారంభించారు.పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఎస్.ఈ.ఆర్.పి. సిబ్బంది, డిపిఎం లు, ఏపిఎం లు, సి.సి.లు, వి.వో.ఏ.ఎస్ ఏం.ఈ.పి.ఎం.ఏ. సిబ్బంది, ఆర్.పి.సి. తదితరులను డి.ఆర్.డి.వో. పి.దామోదర్ అభినందించారు.ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచి, సామాజికంగా, ఆర్థికంగా మరింత సాధికారత సాధించేలా కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్..97 మందిపై కేసులు

ప్రజాదివాస్
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్



తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ూణజూ అడ్మి న్, జి నర్గటందర ఈ డ్రైవ్‌లో భాగంగా 97 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.76 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,15 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే – 79 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -12 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -06 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (21.09.2026 శీ 26.09.2026) లో 89 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.03 మందికి జరిమానా, జైలు శిక్ష, 01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,85 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# విశ్వనాథపురంలో ఫుడ్ మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ప్రజాదివాస్
గీసుగొండ మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో ఫుడ్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి అనుకూలమైన ప్రాంతాన్ని , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏ. ప్రియాంక అనిల్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా ఫుడ్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, మార్కెటింగ్ వసతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.ఫుడ్ మార్కెట్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు అందడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం, వ్యాపార కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అన్నారు.

